## ఏఐఎస్ఎఫ్ ఆంధ్ర యూనివర్సిటీ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆంధ్ర విద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ వద్ద విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు హాజరయ్యారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని 11 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది. యూనివర్సిటీ విభాగ అధ్యక్షునిగా బి.నెహెమియా, కార్యదర్శిగా జె.అభిషేక్, ఉపాధ్యక్షులుగా కంజీర, దుర్గ, సుమన్, పవన్ కళ్యాణ్, సహాయ కార్యదర్శులుగా చైతన్య, రాజేష్, నూతన్, ఆదర్శ్, నరేష్, కోశాధికారిగా హరి కృష్ణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 14 యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న చూపించాడు వున్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని అలాగే పూర్తిస్థాయిలో విద్యార్థులకు ల్యాబ్స్ అందుబాటులో తీసుకురావాలని కోరారు. యూనివర్సిటీలలో విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కారం చేయాలని నూతన కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు, సమితి సభ్యులు హేమంత్, శేఖర్ పాల్గొన్నారు.

## ప్రణవ్ గోపాల్‌కు ఏఐఎస్ఎఫ్ అభినందనలు

విశాలాంధ్ర - విశాఖ: వీఎంఆర్డీఏ చైర్మన్‌గా నియమితులైన టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ ప్రణవ్ గోపాల్‌ను ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ప్రణవ్ గోపాల్ గత 15 సంవత్సరాలుగా విద్యార్థి నాయకుడిగా ఉంటూ విద్యార్థి సంఘానికి అలాగే టీజేపీ పార్టీకి అనేక సేవలు చేశారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీ ఎన్ని ఒత్తిళ్ల తీసుకొచ్చినా వెనకడుగు వేయకుండా ముందుండి సంఘాన్ని నడిపించిన వ్యక్తి అని కొనియాడారు. కొన్ని సందర్భాల్లో అక్రమ కేసులకు బలై జైలు జీవితం కూడా గడిపారని తెలిపారు. గతంలో ప్రణవ్‌తో కలిసి ఉమ్మడిగా కార్య క్రమాలు చేసినట్టు తెలిపారు. ఆయన కష్టాన్ని గుర్తించి పార్టీ మంచి బాధ్యతలు ఇవ్వడం శుభ పరిణామమని తెలిపారు. ప్రణవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు జి.అభిషేక్, బి.నెహెమియా, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

### నేడు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నాకు తరలి రండి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పోరాటంలో భాగంగా సోమవారం ఉదయం జీవీఎంసీ ఆఫీస్ ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద జరుగు ధర్నాని జయప్రదం చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆరిలో ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శివాజీ నగర్ పెద్ద గదిలి, రామకృష్ణాపురం ప్రాంతాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆరిలోవ జోన్ గౌరవ అధ్యక్షులు పిల్లి వీర్రాజు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడినట్లుగా చందగా ఉందన్నారు. గత జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 అడ్డం పెట్టుకొని వెల్ఫేర్ బోర్డు పేరుతో నిర్మాణ యాజమానులు, ప్రభుత్వ సంస్థలు నుండి కోట్ల రూపాయలు వసూలు చేసుకున్న జగన్ సొంత ప్రయోజనాలకు వాడుకున్నారు తప్ప కార్మికులకు ఒక రూపాయి కూడా ఆర్థిక సహాయం చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గెలిస్తే ఇసుక పాలసీని మారుస్తామని అందరికీ ఇసుక ఉచితంగా ఇస్తామని సంక్షేమ బోర్డును పునః ప్రారంభించి భవన నిర్మాణ కార్మికుల ఆదుకుంటామని నేడు ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఫైల్ మీద పెడతామని చెప్పిన నేతలు అధికారంలోకి రాగానే అవన్నీ మరిచిపోయి చంద్రబాబు ప్రభుత్వం వచ్చి నెలలు గడుస్తున్నా 50 లక్షల మంది కార్మిక ప్రయోజనాల కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు నిధులు, విధులు, వినియోగంపై చర్చించి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో జరగనున్న రాష్ట్ర శాసనసభ సమా వేశాలలో సంక్షేమ బోర్డు పునరుద్ధరించి ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధంగా బోర్డు ద్వారా కార్మిక స్కీంలు ప్రయోజనాలు అమలు చేయాలని, బోర్డు నుండి గత ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను, అలాగే రాష్ట్ర విభజన సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నుంచి ఆంధ్రప్రదేశ్ సంక్షేమ బోర్డుకి రావలసిన వాటాను తెలంగాణ ప్రభుత్వం నుండి రప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాసరావు, ఆర్.అప్పారావు, మధు, కరక రమణ, శివాజీ, మారడపూడి శ్రీనివాస్, వెంకనాయుడు, మామిడి మోహన్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 26న విశాఖలో రన్ ఫర్ డాక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఈ నెల 26వ తేదీన విశాఖ బీచ్ రోడ్‌లో నిర్వహించనున్న రన్ ఫర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోస్టర్‌ను విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు, విశాఖ నగర జనసేన అధ్యక్షులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదివారం ఆవిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఆలుమ్ని అసోసియేషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు, పరిశోధకులు బోధన, బోధనేతర సిబ్బంది, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ భీమ్ సేన వార్, టిఎన్ఎస్ఎఫ్ టిఎన్టియుసి డిహెచ్పిఎస్, దళిత, బీసీ, మైనారిటీ, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆ సొసైటీ అధ్యక్షులు ఆచార్య కోటి జాన్, సెక్రటరీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్, ఆచార్య ఎం.రామకృష్ణ, డాక్టర్ బి. మోహన్ బాబు, మద్రివేముల శ్రీనివాస్, డాక్టర్ సుధీర్, ఏయూ టీఎన్‌టీయూసీ ప్రతినిధి ఆవాల రమేష్, డాక్టర్ సిహెచ్ ప్రసాద్, డాక్టర్ శిరీష్ కుమార్, డాక్టర్ విక్రమ్, డాక్టర్ సురేంద్ర, చొప్పర బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## సామాజిక భవనం ప్రారంభం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 58వ వార్డు కుంచాలమ్మ కాలనీలో కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నిధులతో నిర్మించిన సామాజిక భవనాన్ని ఆదివారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు ప్రారంభించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ యాజమాన్యం అధికారులు జ్ఞాన సుందరం, శ్రీనివాస్, నాగరాజు, రమణ, టీడీపీ నాయకులు, మాజీ కార్పొరేటర్ శ్రీరామ ఉమామహేశ్వరి, వార్డ్ అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు, వార్డు ప్రధాన కార్యదర్శి పోతాబత్తుల ఏడువార్డుల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి జోజ్ బాబు, శ్రీనివాస్, శివారెడ్డి ,రాజేష్ రెడ్డి, రమణ, సుజాత, నాని, కామేష్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## మిరుమిట్లు గొలుపుతున్న శంఖుచక్ర నామాలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహా లక్ష్మీనృసింహ స్వామివారి వైకుంఠ వాసులు మెట్టపై శంఖు, చక్ర నామాలు ఆదివారం సాయంత్రం అనువంశిక ధర్మకర్త పి.అశోక్ గజపతి రాజు, జి.ఆర్.టి సంస్థ వారు ప్రారంభించారు. ఘాట్ రోడ్‌లో 2014 హుద్ హుద్ తుఫానుకు అప్పన్న కొండపై కనుమరుగైన శంఖు చక్ర నామాలు ఎట్టకేలకు మోక్షం లభించింది. పంచ గ్రామాల ప్రజలకు దాదాపు దశాబ్ద కాలం దాటిన తర్వాత శాశ్వతమైన శంఖు చక్ర నామాలు వెలుగుల జిలుగులు దర్శనమిస్తున్నాయి. జీఆర్టి జ్యువెలర్స్ సంస్థ అందించిన సుమారు కోటి రూపాయల నగదుతో దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు నిర్మించిన వీటిని ఆదివారం సాయంత్రం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కె.రామచంద్ర మోహన్, 98వ వార్డు కార్పొరేటర్ పివి, ఈవో వి.త్రినాధరావు, ఇంజనీరింగ్ అధికారులు ఆధ్వర్యంలో ప్రారంభించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

విశాలాంధ్ర - భీమిలి: భీమునిపట్నం జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించనున్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర - ఆనందపురం: భారత ప్రభుత్వం కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర విశాఖ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ జూనియర్ కాలేజీలో ఏక్ పేడ్ మా కి నామ్ అనే కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా ఇందిరాగాంధీ ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గ్రహీత ఆర్.లీలా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పేరుతో ఒక మొక్క నాటండి అనే నినాదం పిలుపునిచ్చారని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణానికి ఎంతో మంచిదని పర్యావరణ పరిరక్షణకై మొక్కలు ప్రతి ఒక్కరూ నాటాలని తెటలిపారు. ఇంధన వాహనాలు భారతదేశంలో ఎక్కువగా నడపడం వలన వాతావరణం కలుషితం అవుతుందని వాతావరణం కలుషితం కాకుండా ఉండాలంటే మొక్కలు ప్రతి ఒక్కరూ నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆయన కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా గాంధీ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, యువతీ యువకులు పాల్గొన్నారు.

## జోరుగా టీడీపీ సభ్యత్వాల నమోదు

### రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి

విశాలాంధ్ర - పీఎం పాలెం: టీడీపీ సభ్యత్వాలను అధిక సంఖ్యలో నమోదు చేయించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచన మేరకు మధురవాడ ప్రాంతంలో అత్యధిక సభ్యత్వాలు నమోదుకు కృషి చేస్తున్నామని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు అన్నారు. ఆదివారం 5వ వార్డు పరిధి నగరంపాలెం, స్వతంత్రనగర్, రాజీవ్ గృహకల్ప, శారదానగర్, స్వయంకృషి నగర్ ప్రాంతాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రారశి అప్పలరాజు, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డ్ అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఈగల అప్పలనాయుడు, గండి రామనాయుడు, గంట రమేష్, మోహన్, రాంబాబు, కొత్తల శ్రీనివాసరావు, జోగేశ్వరపాత్రో, ఓలేటి శ్రావణ్, మోకార రవికుమార్, కంబపు కామరాజు, నల్లన ఆనందరావు, మహిళా నాయకురాలు నాగోతి అనిత, దుర్గ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26న దేశవ్యాప్త ఆందోళన జయప్రదం చేయండి

విశాలాంధ్ర - విశాఖ: కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆటో మోటార్ కార్మికుల హక్కులు హరించే విధంగా 894 గెజిట్ నోటిఫికేషన్ తీసుకువచ్చిందని, దానికి అనుసంధానంగ గత వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 21, 31 తీసుకువచ్చి వందల్లో ఉన్న జరిమానాలను వేలల్లోకి, వేలల్లో ఉన్న జరిమానాలను 10 వేల నుండి లక్ష రూపాయలు వరకూ పెంచిందని విశాఖపట్నం జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం (ఏఐటీయూసీ) విశాఖ జిల్లా అధ్యక్షులు షేక్ రెహమాన్ విమర్శించారు. ఆరిలోవ హెల్త్ సిటీ అపోలో హాస్పిటల్ దగ్గర శ్రీ కాశీ విశ్వేశ్వర ఆటో స్టాండ్‌లో జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. ఆటో మోటార్ కార్మికులు ఆర్థికంగా నష్ట పోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి జీవో నెంబర్ 21, 31 లను రద్దు చేస్తామని, ఆటో మోటార్ కార్మికులకు సంవత్సరానికి 15 వేల రూపాయలు, ఆటో డ్రైవర్ పిల్లలకు అమ్మ ఒడి కింద సంవత్సరానికి 15 వేలు ఇస్తానని చెప్పి నేటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చెప్పిన దానికి తల ఆడిస్తూ ముందుకు పోతోందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కొనసాగించాలని, జీవో నెంబర్ 21, 31లను, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ నెల నవంబర్ 26 న దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు కిసాన్ మోర్చా, ప్రజా సంఘాలు ఊరేగింపు, ధర్నాలు, బహిరంగ సభలకు పిలుపునివ్వడం జరిగిందని, దానిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఈగలవలస అప్పలరాజు, వైస్ ప్రెసిడెంట్ కె.లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ ఎం.రామ్మోహన్, ట్రెజరర్ వి.రమణ, జాయింట్ ట్రెజరర్ హరి, పాత్రపిల్లి శ్రీను పాల్గొన్నారు.

## శివశక్తి నగర్‌లో యువతి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర - పీఎం పాలెం: ఎస్.వి.ఎస్ ఫైనేయర్ కాస్టల్ అపార్ట్మెంట్‌లో 4వ అంతస్తు నుండి పడి జె.గాయత్రి (18) అనే యువతి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన స్థాని కంగా తీవ్ర కలకలం రేపింది. పై నుండి జారి పడినట్టు చెబుతున్నప్పటికీ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతురాలి తండ్రి భద్రాచలం సీ మేన్‌గా పని చేస్తున్నారు. విశాఖ నుండి నెల క్రితమే యుఎస్‌ఏ వెళ్లారు. ఈ యువతి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం కావడంతో పీఎం పాలెం పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు.

## కార్తీక పౌర్ణమి విశిష్టతపై ప్రచారం

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం అయినాడ పంచాయతీ సత్యనారాయణ పురం గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక విజయరామపురం కమిటీ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి విశిష్టత గూర్చి వివరించారు. కార్తీక పౌర్ణమి రోజున దేవాలయాల్లో ధ్వజ స్థంభం పైన దీపం వెలిగిస్తారని, ఇలా వెలిగించడం వలన దేవాలయంలో ధ్వజస్తంభం నుండి దేవుని రాజ్యం ప్రారంభమై గర్భగుడిలోని భగవంతుని వరకు దైవ రాజ్యమే ఉంటుందన్నారు. కార్తీక మాసం డిసెంబర్ 1వ తేదీ వరకు ఉంటుందని అందరూ దీపారాధన చేయాలని, యోగ సాధన చేయడానికి గుర్తుగా దీపం వెలిగించాలని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు కే.త్రినాధరావు, సభ్యులు జి.కృష్ణ సూరప్పుడు, టి.సురేష్, బి.పైడన్న, కే.సంతోష్, లక్ష్మి, ఆదమ్మ, ఎస్.అచ్చయ్యమ్మ, కే.లక్ష్మి, వి.భవాని, కే.రాజు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో బాల్య శుక్లంపై అవగాహన నడక

విశాలాంధ్ర - విశాఖపట్నం: బాలల నేత్ర సంరక్షణా వారం పురస్కరించుకొని బాలల్లో కంటి వ్యాధులు, బాల్య శుక్లం వ్యాధులపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో నేత్ర సంరక్ష అవగాహనా నడక కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నగరంలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ జిఎంఆర్ వరలక్ష్మీ ప్రాంగణం ఆధ్వర్యంలో బీచ్ రోడ్‌లో నడక కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశాఖ ఎల్వీపీఈఐ కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ అభిష్ణ శర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలలో అనేక కంటి వ్యాధుల పట్ల సామాజిక అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వ్యవస్థ అంతటా బాలల నేత్ర సంరక్షణ అవగాహనా వారం నిర్వహిస్తుందన్నారు. ఈ సంవత్సరం వ్యవస్థ అంతటా నవంబర్ 7 నుంచి 14 వరకూ జరుపబడుతున్నదన్నారు. ఎల్విపిఇఐ అన్ని చోట్లా చిత్రలేఖనం/ఫాన్సీ డ్రెస్/ వక్తృత్వం /క్లే మోడలింగ్/ బ్రెయిలీ చదవడం/పాటరీ సెషన్లు తదితర పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం "బాల్య శుక్లం" అంశంపై ప్రధానంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. బాల్య శుక్లాలు, పిల్లల చూపుపై వాటి ప్రభావం, త్వరిత గుర్తింపు, చికిత్స ప్రాధాన్యత పట్ల అవగాహన పెంచడం, సత్వర వైద్య సలహా పొందడానికి తల్లిదండ్రులను ప్రోత్సహించడం ఈ నడక లక్ష్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాలలు వారి తల్లిదండ్రులు బాల్య శుక్లాలపై అవగాహన కలిగించడానికి ప్లకార్డులు పట్టుకుని నడకలో పాల్గొన్నారు.

## యూబీఐ ఆధ్వర్యంలో నారీ శక్తి బ్రాంచి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశాఖ నగరం సీతమ్మధారలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నారీశక్తి బ్రాంచిను ప్రారంభించారు. దేశంలో విశాఖతోపాటు బెంగళూరు, చెన్నై, జైపూర్, ముంబై నగరాల్లో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ వర్చువల్ విధానంలో నారీశక్తి బ్రాంచిలను ప్రారంభించారు. సీతమ్మధార హెచ్.బి.కాలనీ రోడ్డులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నారీశక్తి బ్రాంచి ప్రారంభ కార్యక్రమంలో బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యస్.రామ్ సుబ్రహ్మణ్యన్ , జోనల్ హెడ్ శాలిని మీనన్, రీజనల్ హెడ్ ఆర్.నరసింహ కుమార్, బ్రాంచి మేనేజర్ యం.ముకుంద ప్రియ తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు తోడ్పాటును ఇవ్వటంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. నారీశక్తి ప్రత్యేక బ్రాంచి ఏర్పాటు ద్వారా మహిళలు, పారిశ్రామిక వేత్తలుగా, వ్యాపార వేత్తలుగా రాణించడానికి ఋణ సదుపాయం కల్పించడంతో పాటు నెట్‌వర్కింగ్, నైపుణ్యాభివృద్ధికి కూడా సహకారం ఇవ్వడం జరుగుతుందన్నారు. జోనల్ హెడ్ శాలిని మీనన్ మాట్లాడుతూ నారీ శక్తి బ్రాంచి ద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందడానికి సేవలు, సలహాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక రుణ పథకాలతో పాటు కావలసిన వనరులు కూడా సమకూర్చడం జరుగుతుందన్నారు. మహిళా సాధికారతతో ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, డిప్యూటీ రీజనల్ హెడ్ వీజీఆర్ నాయుడు, రమేష్, ఉదయ్ భాస్కర్, చీఫ్ మేనేజర్ జి.జి.కె.యస్.నాయుడు, వివిధ బ్రాంచిల మేనేజర్లు, సుచిత స్మిత, సిహెచ్.రమేష్, జి.ఉమాపతి, బి.వినయ్, హరిబాబు, బ్యాంక్ అధికారులు, మహిళా ఖాతాదారులు పాల్గొన్నారు.

## పివి సురేష్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర - మల్కాపురం: పీవీఎస్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదాన కార్యక్రమాలు చేపడుతున్న అధినేత పివి సురేష్‌ను ఎఫ్‌బిడిఏ ఫౌండేషన్ సభ్యులు వినోద్ బాలు, కిరణ్‌లు ఘనంగా సన్మానించారు. విశాఖలో అత్యధిక యూనిట్స్ రక్తాన్ని సేకరించినందుకు పివిఎస్ హెల్పింగ్ హ్యాండ్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత సురేష్‌ను పలువురు అభినందించారు. అనంతరం ఆయన చేసిన సేవలకు గాను ఘనంగా సత్కరించారు.

## మార్కెట్ రోడ్‌లో నిరంతర ట్రాఫిక్

### సర్వీస్ రోడ్లో అధిక సంఖ్యలో వాహనాల పార్కింగ్
### క్షేత్రస్థాయి పరిష్కారం ఆలోచించండి
### ట్రాఫిక్ పోలీసులకు కత్తి మీద సాము

విశాలాంధ్ర - ఆనందపురం: ఉత్తరాంధ్రకే పెద్ద పేరొందిన మహాత్మా పువ్వుల మార్కెట్ వేములవలస సర్వీస్ రోడ్లో నిత్యం ట్రాఫిక్ సమస్య ప్రధానంగా చెప్పవచ్చు. అనేకమార్లు ఈ ట్రాఫిక్ పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పునరాలోచన చేయాలని పలువురు అధికారులు, నాయకులకు స్థానిక ప్రజలు, వాహనదారులు, పోలీసులు మొరపెట్టుకున్నప్పటికీ ఎటువంటి పరిష్కారం కాలేదని స్థానికులు వాపోతున్నారు. నిత్యం ట్రాఫిక్‌తో మార్కెట్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెందుర్తి నుంచి వచ్చే వాహనాలు భారీ సంఖ్యలో సర్వీస్ రోడ్లో నిత్యం కార్ల పార్కింగ్ వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. ట్రాఫిక్ పోలీసులు అపరాధ రుసుం విధించినప్పటికీ వాహనదారులు భయపడడం లేదని స్థానికులు వాపోతున్నారు. పోలీసులు ఆ ట్రాఫిక్‌ను నిలువరించడానికి సమయం వెచ్చించాల్సి వస్తోంది. మార్కెట్‌కు వచ్చే వాహనదారులకు నిత్యం ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అటుగా పోయే ప్రయాణికులు మార్కెట్ వద్ద ఆగి కావలసిన వస్తువులను క్రయవిక్రయాలు జరుపుకోవడం, ఈ సమయంలో రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేయడం ఇవన్నీ కూడా ట్రాఫిక్‌కు ముఖ్య ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ట్రాఫిక్ పోలీసులకు వాహనదారులు సహకరించి అవకాశం మేర పార్కింగ్ పరిధిలోని మాత్రమే వాహనాలను పార్కింగ్ చేసి రోడ్డుపైన వాహనాలు పార్కింగ్ చేయకుండా ఉండాలని స్థానికులు వాపోతున్నారు.

## అప్పన్న నిత్యాన్న ప్రసాదానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్యాన్న ప్రసాద పథకానికి విజయనగరంకు చెందిన అమిత్ కుమార్ జైన్ రూ. 1,11,116/-లు విరాళంగా పర్యవేక్షణాధికారి విక్రమ్‌కు నగదు రూపంలో అందజేశారు. ఆలయ మర్యాదల ప్రకారం దాతకు స్వామివారి ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డిడి రూపేణా విరాళం ఇచ్చిన సంబంధిత అధికారి వద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చిన విరాళాలు స్వామివారికి చెందవని అధికారులు తెలిపారు. దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్నా 9491000635కు సంప్రదించాలని ఈఓ త్రినాధరావు తెలిపారు.

**IN THE HON'BLE COURT OF II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM**
**I.A.334/2024, I.A.335/2024, I.A.336/2024, I.A.337/2024, I.A.338/2024 & I.A.339/2024 in I.A.152/2019 & I.A.792/2019 in**
Between: **O.S.450/2012**
**Dadi Sri Ramakrishna** ...Petitioner/7th Defendant
And
**Konathala Suri Jaggarao** ...(Plaintiff) Respondents
**Pujari Hymavathi and others** ...Defendants

**NOTICE**

To
**Proposed Respondents 8 & 9:**
**R-8: Sri Pujari Syamsundar**, S/o. late Pujari Ganapathi Rao, Hindu, aged 45 years, Occupation Business, R/at D.No.37-3-1, Near old I.T.I., Visakhapatnam.
**R-9: Sri Pujari Chandramouli**, S/o. late Pujari Ganapathi Rao, Hindu, aged 40 years, Occupation Business, R/at D.No.37-3-1, Near old I.T.I., Visakhapatnam

**NOTICE FOR APPEARANCE BEFORE THE HON'BLE COURT IN THE IN THE INTERLOCUTORY APPLICATIONS BEING I.A.334/2024, I.A.335/2024, I.A.336/2024, I.A.337/2024, I.A.338/2024 & I.A.339/2024**

It is hereby informed through this Notice being published in the News Paper, as per the orders of the Hon'ble Court, that the Petitioner filed the above numbered I.As in I.A.152/2019 and I.A.792/2019 in O.S. 450/2012 claiming the reliefs as mentioned there in and that as you are purposefully avoiding to receive the notices. Therefore, you are hereby called upon to appear before the Hon'ble Court on **26-11-2024** at **10:30 A.M.**, either in person or through your counsel for answering the claims made by the petitioner and your failure would entail that you are not interested to defend yourself and the I.As would be heard and disposed off on merits. (By Order of the Hon'ble Court)

**S. NARAYANA & I.V. MADHUSUDHANA RAO**
Advocates, Visakhapatnam. **Cell: 98480 79684**

# మన దేవాలయాలను మనమే రక్షించుకుందాం

విశాలాంధ్ర - చోడవరం: మన దేవాలయాలను మనమే రక్షించుకోవాలని ఓలేటి సత్యనారాయణ అన్నారు. చోడవరం వేంకటేశ్వర కళ్యాణ మండపంలో చోడవరం ఖండ, విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం హైందవ శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓలేటి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ 2025 జనవరి 5 న విజయవాడలో జరిగే హైందవ శంఖారావం కార్యక్రమం విజయవంతం చేయాలి అని ఆర్.ఎస్.ఎస్.ప్రాంత కార్యకారిణి సభ్యులు ఓలేటి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. అధే విధంగా చలో విజయవాడ కరపత్రాన్ని విడుదల చేసారు. ప్రతీ హిందూవు దేవాలయాల రక్షణ కోసం దీక్ష బూనాలని పిలుపునిచ్చారు. అనంతరం దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించేలోగా దేవాలయాల నిర్వహణలో చేయాల్సిన సంస్కరణలు తెలిపారు. దేవాలయాలలో, దేవదాయ ధర్మదాయ శాఖలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలన్నారు. దేవాలయాలన్నింటా పూజా, ప్రసాద కైంకర్య సేవలన్నీ అత్యంత భక్తి శ్రద్ధలతో, నాణ్యతతో నిర్వహించేలా చూడాలి అని కోరారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులలో కూడా హిందువులు మాత్రమే ఉండాలని, దేవాలయ ట్రస్టు బోర్డులలో రాజకీయపార్టీలతో ప్రమేయంలేని హిందూ దైవ భక్తులుమాత్రమే ఉండాలన్నారు. దేవాలయాల నిర్వహణపై ధర్మాచార్యులు తయారు చేసిన నమూనా విధి విధానాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హైందవ శంఖారావం కమిటీ సభ్యులు దండుపాటి సన్యాసిరావు, చిలువూరి ప్రసాద్రాజు, కందర్ప రమణ మూర్తి, కొండమంచిలి చలపతిరావు, రేజేటి నరసింహచారి, సిరియల సత్యనారాయణ, జి.పి.ఎస్. నాయుడు, ఆర్.ఎస్.ఎస్., వి.హెచ్.పి., ఎస్.ఎస్. ఎఫ్. బి.జె.పి. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 8 నుండి దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ డెవలప్మెంట్ అసోసియేషన్ తొలిసారిగా డిసెంబర్ 8 నుండి 11వ తేదీ వరకు హిందుస్థాన్ జింక్ క్రికెట్ మైదానంలో దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు సోషల్ యాక్టివిస్టు ఉరుకూటి చైతన్య తెలిపారు. ఆదివారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పది జిల్లాల నుండి పది టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. ఆంధ్ర క్రికెట్ సెంట్రల్ బోర్డుకు అను బంధంగా ఉన్న ఏపీ స్టేట్ దివ్యాంగుల క్రికెట్ డెవలప్మెంట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఈ పోటీలకు తాను లక్ష రూపాయలు, 70వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చట్టి గోపి 25 వేల రూపాయలు విరాళంగా అందజేస్తున్నామన్నారు. పోటీలను ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా జరుగుతున్న దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గాజువాక సమీపంలోని జింక్ మైదానంలో జరుగు దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు

జరుగుతున్నాయని వెల్లడించారు. వందే భారత్ బ్లడ్ బ్యాంకు అధినేత వినోద్ బాలు టోర్నమెంట్ నిర్వాహకులు మణికంఠ, హేమ సుందర్, బలరామకృష్ణ,షేక్ హుస్సేన్, సూరిబాబు, నందన్ సాయి, బి బాలకృష్ణ,ప్రవీణ్, కోదండం తదితరులు పాల్గొన్నారు.

# కేర్ ఆధ్వర్యంలో ఐఏఎస్ వన్ వైజాగ్ షోలర్డ్ ఆర్థోస్కోపీ సమ్మిట్

విశాలాంధ్ర- విశాఖపట్నం: విశాఖలోని కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైజాగ్ ఇండియన్ ఆర్థోస్కోపీ సొసైటీ ఆంధ్రప్రదేశ్ ఆర్థోస్కోపీ అసోసియేషన్ సహకారంతో 'ఐఏఎస్ వన్ వైజాగ్' షోలర్డ్ ఆర్థోస్కోపీ సమ్మిట్‌ను విజయ వంతంగా నిర్వహించింది. ఈ వన్ డే ఎడ్యుకేషనల్ సమ్మిట్ "పునరుద్ధరణ బ్యాలెన్స్" అనే థీమ్‌తో భుజం ఆర్థోస్కోపీపై దృష్టి సారించింది. దేశవ్యాప్తంగా ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్లు ఈ సదస్సులో పాల్గొని, ఆర్థోస్కోపీ అత్యాధునిక సర్జరీ టెక్నిక్‌లను

సదస్సులో ప్రస్తావించారు. కేర్ హాస్పిటల్స్ వైజాగ్ టీం, డాక్టర్ శ్రీనివాస్ జి, డాక్టర్ రాజేష్ రెడ్డి, మరియు డాక్టర్ సంతోష్ రామ్ ఆధ్వర్యంలో భుజం ఆర్థోస్కోపీ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కేర్ హాస్పిటల్స్ హెచ్‌సీఓ మయూఖ్ చౌధురి మాట్లాడుతూ తమ అధునాతన సాంకేతికత నైపుణ్యంతో మెడికల్ ప్రాక్టీసులో నూతన అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం" అని అన్నారు.

## బీజేపీ అధికార ప్రతినిధితో ఈర్లె భేటీ

విశాలాంధ్ర - చోడవరం: భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డిని టీటీడీ బోర్డు మెంబర్‌గా ప్రభుత్వం నియమించినందునకు అభినందనలు తెలియజేస్తూ తిరుపతి లో భేటీ బా.జా.పా మీడియా ప్రతినిధి ఈర్లె శ్రీరామమూర్తి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం పార్టీ పునర్నిర్మాణానికి సభ్యత్వం కీలకమని, దానిపై దృష్టి సారించవలసిందిగా ఈర్లె ను భాను ప్రకాష్ రెడ్డి కోరారు.

## బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో దీపోత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం: వేములవలస జిఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం సాయంత్రం దీపోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వందలాది భక్తులు పాల్గొన్నారు. 11, 12 తేదీలలో కార్తీక దీపోత్సవము ద్వాదశ, జ్యోతిర్లింగ, దివ్య దర్శనం ,భక్తులకు కల్పిస్తున్నట్లు ప్రజాపిత బ్రహ్మకుమారీస్ తెలిపారు. సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కార్తీక దీపారాధన్‌ఉంటుందని చెప్పారు. అలాగే ఉదయం 4 గంటల నుండి రాత్రి 9గంటల వరకుద్వాదశ జ్యోతిర్లింగ దివ్య దర్శనం చేసుకోవచ్చని వివరించారు. ఈనెల 12న రుద్ర జ్ఞాన యజ్ఞం చేయనున్నట్లు ప్రజాప్రతా బ్రహ్మకుమారీస్ (వేములవలస) తెలియజేశారు. కాబట్టి ఈ కార్యక్రమాలలో భక్తులందరూ పాల్గొనాలని తెలిపారు.

# ఘనంగా ప్రారంభించిన రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలు

## హాజరైన ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - గాజువాక: గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో కణితి జిల్లా ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న 68వ రాష్ట్రస్థాయి అండర్ -14 నెట్ బాల్ పోటీలకు ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు విశాఖ జిల్లా ప్రాతినిధ్యం వహించడం అందులో నా నియోజకవర్గం 87వ వార్డ్‌లో ఉన్న కణితి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందని, పిల్లలు అందరు మంచి ప్రతిభ కనపరచాలని ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు మంచి సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమం లో కళ్లేపల్లి శ్రీనివాసవర్మ,

పావాడ రమణమూర్తి, జీవీ రమణ, పోతల కృష్ణ,కిరణ్, బలిరెడ్డి నాగేశ్వరరావు, హెడ్ మాస్టర్ సూర్య ప్రకాష్, మన్నాజీ, నారాయణరావు, ఉపాధ్యాయులు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 21 నుండి ఇన్సెన్స్ మీడియా 9వ అంతర్జాతీయ అగర్బత్తి అండ్ పెర్ఫ్యూమ్ ఎక్స్‌పో

విశాలాంధ్ర - విశాఖపట్నం: తన 9వ అంతర్జాతీయ అగర్బత్తి అండ్ పెర్ఫ్యూమ్ ఎక్స్‌పో 2024ను ఈనెల 21 నుండి 23 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుందని ఇన్సెన్స్ మీడియా ప్రకటించింది. ఈ కార్యక్రమంలో 100,000 చదరపు అడుగుల ఎగ్జిబిషన్ స్థలం ఉంటుంది. ఈ పరిశ్రమకు చెందిన అంతటా 200 కంటే ఎక్కువ ఎగ్జిబిటర్లు/కంపెనీలు ఈ ప్రదర్శనలో పాల్గొననున్నాయి. ఈ మూడు రోజుల ఎక్స్‌పో అపరిమిత వ్యాపార అవకాశాలను అందిస్తుంది. భారతదేశం, విదేశాల నుండి 10,000ం వాణిజ్య సందర్శకులను ఆకర్షిస్తుంది. ధూపం, పరిమళ ద్రవ్యాలు,సంబంధిత ఉత్పత్తుల రంగాలలో పరిశ్రమ అగ్రగామి సంస్థలు, ఆవిష్కర్తలు తాజా పోకడలు, నూతన పరిణామాలను ప్రదర్శించడానికి సమావేశమవుతారు. ప్రముఖ స్పాన్సర్‌లు ఈ కార్య క్రమానికి మద్దతు ప్రకటించాయి. జీటీ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (చెన్నై)తో టైటిల్ స్పాన్సర్‌గా, ఏఎఫ్ఎఫ్ అరోమాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (కోల్‌కతా) ప్రధాన స్పాన్సర్‌గా ఉన్నాయి.

అదనపు సహ-స్పాన్సర్‌లలో బాలాజీ అగర్బత్తి, లక్ష్మి ప్రోడక్ట్స్, శ్రీ ట్రేడింగ్, అంబికా అగర్బత్తి, బిగ్ సఫారి, వర్షా అగరబత్తి మొదలైన ప్రముఖ అగర్బత్తి వ్యాపార సంస్థలు, కీలక బ్రాండ్‌లు ఉన్నాయి. ఈ ప్రదర్శనకు 10 దేశాల నుండి వాణిజ్య సందర్శకులు వస్తారని భావిస్తున్నారు. ఈ 3 రోజుల మెగా షోలో తాజా అగర్బత్తి, పెర్ఫ్యూమరీ మెషీన్లు, అగరబత్తి, అత్తర్ బ్రాండ్లు, పెర్ఫ్యూమరీ కంపెనీలు, భారతదేశం, విదేశాల నుండి ముడిసరుకు సరఫరాదారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - ఆనందపురం: గడచిన పది సంవత్సరాలలో మరచిపోయిన జ్ఞాపకాలను, మధుర అనుభూతులు నెమరు వేసుకుంటూ మరలా కలవాలని దృఢ సంకల్పంతో అందరూ ఐక్యతగా ఆదివారం గిడిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2014- 15 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆనందపురం ఎంఈఓ-2, పూర్వపు ఉపాధ్యాయులు గంగరాజు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఉన్నత స్థితికి వెళ్లిన ఉపాధ్యాయులకు ఎప్పటికీ పిల్లలే అన్నారు. వ్యక్తి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న విద్యార్థి దశ నుండే ప్రక్క ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల సమ్మేళనం సమాజ సేవకి నాంది కావాలన్నారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను విద్యార్థులు ఉపాధ్యాయులు నెమరు వేసుకున్నారు. విద్యార్థులు ఉన్న స్థితికి వెళ్ళినప్పుడు తల్లిదండ్రులతో పాటు విద్య అందించిన ఉపాధ్యాయులకు ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు శినగం రాజా త్రివేణి, (పండు), శినగం స్వాతి, శినగం తులసి, కంది సురేష్ ఆధ్వర్యంలో 10 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరినీ ఒక్క తాటిపై తీసుకువచ్చి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఐక్యంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టడంతోపాటు ఒకరికి ఒకరు కష్ట సుఖాల్లో తోడు ఉంటామని ప్రతిజ్ఞ చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు ఇమంది పైడిరాజు, ఉపాధ్యాయులు అప్పలనాయుడు, గొర్లి కృష్ణ, చైతన్య,రమేష్, 17 మంది ఉపాధ్యాయులు, 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రం విధానాలకు వ్యతిరేకంగా 26న నిరసన

విశాలాంధ్ర - అనకాపల్లి: కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి .కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షులు ఆర్.శంకరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరుడు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడవసారి కార్మిక రైతు వ్యతిరేక విధానాలని అవలంబిస్తుందని, రైతాంగం మూడు నెలల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడారని నరేంద్ర మోడీ ఈ చట్టాలను రద్దు చేస్తానని హామీ ఇచ్చి నేటికీ రద్దు చేయలేదని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదని, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని, నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్న ధరలు తగ్గించడానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రజలపై భారాలు వేశారని, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్ల రూపాయలు విద్యుత్ భారాలు వేసిందని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ప్రైవేటీకరణ చేస్తున్నారని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని, వీటన్నిటికీ నిరసనగా జిల్లా కేంద్రాల్లో జరుగు ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు, జిల్లా కోశాధికారి వీ.వీ.శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, అడిగర్ల రాజు, జి రేమండ్ నాయుడు, కే.శాంతి, శివాజీ, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.